1St Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 262 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 29 ఆగస్టు 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 262 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 29 August 2025 PAGES : 8 PRICE : 3/-

# ప్రతి ఇంటికి ఫ్యామిలీ కార్డు...

## ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు
## చంద్రబాబు కీలక నిర్ణయాలు



ఆధార్ తరహాలో కొత్త కార్డుల జారీకి ప్రభుత్వం నిర్ణయం

ప్రభుత్వ పథకాల వివరాలన్నీ ఇకపై ఒకే కార్డులో నమోదు

రైతు బజార్ల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 28)

ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాల పంపిణీని మరింత పటిష్టం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఆధార్ కార్డు తరహాలో ఒక ప్రత్యేక -మిగతా 2లో

## నేడు విశాఖలో పర్యటించనున్న నారా లోకేశ్..

విశాఖ విమానాశ్రయంలో

స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు

రేపు ఉదయం వైజాగ్ కన్వెన్షన్?లో జరగనున్న అర్థ సమృద్ధి కాన్ఫరెన్స్‌లో పాల్గొననున్న మంత్రి

భారత మహిళా క్రికెట్ జట్టుతో భేటీ కానున్న మంత్రి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 28)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు(29-08-25) విశాఖపట్నంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన విశాఖ చేరుకున్నారు. విమానాశ్రయానికి చేరుకున్న నారా లోకేశ్‌కు ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

స్వాగతం పలికిన వారిలో హోంమంత్రి వంగలపూడి అనిత, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, బండారు సత్యనారాయణమూర్తి, విష్ణుకుమార్ రాజు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మేయర్ పీలా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. విమానాశ్రయంలో ప్రజలు, కార్యకర్తలను కలిసి లోకేశ్ అర్జీలు స్వీకరించారు.

## 75 ఏళ్ల రిటైర్మెంట్ వ్యాఖ్యలపై స్పష్టతనిచ్చిన ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

తానుగానీ, ఇతరులుగానీ రిటైర్ అవ్వాలని ఎప్పుడూ చెప్పలేదన్న భగవత్

ప్రధాని మోదీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేయలేదని వెల్లడి

గతంలో చేసిన వ్యాఖ్యలను తప్పుగా అన్వయించుకున్నారని వివరణ

సంఘ్ చెప్పినంత కాలం పని చేస్తామని స్పష్టీకరణ

మోరోపంత్ పింగళి సంఘటనను చమత్కారంగా చెప్పానన్న భగవత్




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 28)

రాజకీయాల్లో, సంస్థల్లో 75 ఏళ్లకు పదవీ విరమణ చేయాలని తాను వ్యాఖ్యానించినట్లుగా జరుగుతున్న ప్రచారంపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ స్పష్టతనిచ్చారు. తాను గానీ, మరే ఇతర రాజకీయ నాయకులు గానీ 75 ఏళ్లకు రిటైర్ అవ్వాలని ఎన్నడూ చెప్పలేదని ఆయన తేల్చి చెప్పారు. వచ్చే నెలలో ప్రధాని నరేంద్ర మోదీ 75వ ఏట అడుగుపెడుతున్న నేపథ్యంలో, గతంలో భగవత్ చేసిన వ్యాఖ్యలు ఆయనను ఉద్దేశించినవేనని జరుగుతున్న ప్రచారానికి ఈ ప్రకటనతో తెరపడింది. గురువారం ఢిల్లీలో జరిగిన "100 వర్ష్ కీ సంఘ్ యాత్ర" కార్యక్రమంలో భగవత్ మాట్లాడుతూ, "నేను రిటైర్ అవుతానని గానీ, ఇంకెవరైనా రిటైర్ అవ్వాలని గానీ ఎప్పుడూ చెప్పలేదు" అని స్పష్టం చేశారు. గతంలో తాను ఆర్ఎస్ఎస్ మాజీ నేత మోరోపంత్ పింగళికి సంబంధించిన -మిగతా 2లో

## జపాన్‌కు పయనమైన ప్రధాని మోదీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 28)



ప్రధాని నరేంద్ర మోదీ రెండు దేశాల పర్యటన మొదలైంది. ఇందులో భాగంగా గురువారం రాత్రి ప్రధాని మోదీ దిల్లీ నుంచి జపాన్ కు పయనమయ్యారు. ఆ దేశ ప్రధాని షిగేరు ఇషిబా ఆహ్వానం మేరకు ఈ నెల 29 నుంచి 30 వరకు అక్కడ పర్యటించనున్నారు. ఇందులో భాగంగా భారత్-జపాన్ 15వ వార్షిక సదస్సులో పాల్గొననున్నారు. ప్రధాని మోదీ చివరిసారి 2023 మేలో జపాన్‌లో పర్యటించారు. అనంతరం షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు చైనా చేరుకోనున్నారు. "జపాన్- భారత్‌ల మధ్య సంబంధాలు గత 11 ఏళ్లుగా స్థిరమైన, గణనీయమైన పురోగతి సాధించాయి. ప్రస్తుత పర్యటనలో భాగంగా ఇరుదేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక, అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించడంపై దృష్టిసారిస్తాను. మరోవైపు.. ఎస్‌సీవోలో భారత్ నిర్మాణాత్మక సభ్యదేశం. ఉమ్మడి సవాళ్లను పరిష్కరించేందుకు, ప్రాంతీయ సహకారాన్ని విస్తృతం చేసేందుకు ఎస్‌సీవో సభ్యదేశాలతో కలిసి పనిచేసేందుకు కట్టుబడి ఉంది. ఈ సదస్సులో భాగంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ తదితరులతో భేటీ అయ్యేందుకు ఎదురు చూస్తున్నాను" అని పర్యటనకు బయల్దేరే ముందు ప్రధాని మోదీ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రతి కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉండాలి - మోహన్ భాగవత్ చైనాలోని తియాంజిన్ వేదికగా ఈ నెల 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సు నిర్వహించనున్నారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధాని మోదీ ఆ దేశాన్ని సందర్శిస్తుండటం -మిగతా 2లో

## ఏపీలో వర్షాలు.. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 28)



బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీ వ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. కృష్ణా పరివాహకంతో పాటు లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకర హోర్డింగులు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలన్నారు.

విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: మంత్రి గొట్టిపాటి

మరోవైపు విద్యుత్ అధికారులతో ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో విద్యుత్ సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తాయని ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఒకట్రెండు -మిగతా 2లో

## వాణిజ్యం ఇప్పుడో ఆయుధం టారిఫ్‌లపై రఘురాం రాజన్ కీలక వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 28)

భారత్‌పై అమెరికా విధించిన అదనపు టారిఫ్‌లు కేవలం ట్రేడ్ టూల్ మాత్రమే కాదని రిజర్వ్ బ్యాంక్ ఇండియా మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. రాజకీయ, ఆర్థిక శక్తిగా ఎదిగేందుకే ట్రంప్ ఈ సుంకాల భారం మోపుతున్నారని అభిప్రాయపడ్డారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన టారిఫ్‌ల అంశంపై స్పందించారు.

"టారిఫ్‌ల భారం భారత్‌కు ఓ మేలుకొలుపు లాంటిది. ఏ దేశంపైనా విస్తృతంగా ఆధారపడకూడదు. యూఎస్‌తో వాణిజ్యం కొనసాగిస్తూనే ఐరోపా, ఆఫ్రికా వంటి దేశాలపైనా దృష్టి సారించాలి. ఈ రోజుల్లో వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక అవసరాలు యుద్ధానికి ఆయుధాలుగా మారుతున్నాయి. వీటిపట్ల న్యూదిల్లీ జాగ్రత్తగా వ్యవహరించాలి. వృద్ధికి ఊతమిచ్చే, యువతకు ఉపాధి కల్పించే సంస్కరణలను తీసుకురావాలి" అని సూచించారు.

ట్రంప్ టారిఫ్‌లు విధించేందుకు అనేక కారణాలు ఉన్నాయని రాజన్ అన్నారు. "కరెంటు ఖాతా లోటు, ద్రవ్య లోటు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని అమెరికాను ఇతర దేశాలు వాడుకుంటున్నాయని ట్రంప్ భావిస్తున్నారు. కానీ, చౌక ధరకు వస్తువులను దిగుమతి చేసుకుంటున్నందుకు అమెరికా వినియోగదారులే ప్రయోజనం పొందుతున్నారన్న విషయాన్ని మర్చిపోయారేమో. ఇక, ఈ సుంకాలను ఆయన ఇతర దేశాలపై పన్నులుగా పరిగణిస్తున్నారు. తద్వారా -మిగతా 2లో

## గత ప్రభుత్వం రూ.400 కోట్లు ఖర్చు చేయలేక.. హంద్రీనీవాను పక్కన పడేసింది: ఆనం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 28)

గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానంపై సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రూ.84వేల కోట్లతో ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. నదుల అనుసంధానానికి పొరుగు రాష్ట్రాల సమ్మతి అవసరమని.. చంద్రబాబు ఆ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సముద్రంలోకి వృథాగా పోయే జలాలపైనా -మిగతా 2లో

## విశాఖలో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 28)

విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్‌ఏర్పాటుపై అధికారిక ప్రకటన వెలువడింది. విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనిపై కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా నిర్ధరించింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో నిర్మాణం కానుంది. గ్రీన్ ఎనర్జీ వినియోగంతో గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటుకానుంది. -మిగతా 2లో



## మార్కాపురం పట్టణ తెలుగుయువత అధ్యక్షుడిగా దొడ్డ దుర్గేష్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని స్వగృహం వద్ద పట్టణ తెలుగుదేశం నాయకులతో కలసి మార్కాపురం పట్టణ తెలుగు యువత అధ్యక్షునిగా దొడ్డ దుర్గేష్ రెడ్డిని నియమించి వారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో తన విజయానికి, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన దొడ్డ దుర్గేష్‌రెడ్డికి మార్కాపురం పట్టణ తెలుగు యువత అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో పార్టీ కోసం మరింత కష్టపడి, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించిన సీఐ శ్రీకాంత్‌బాబు, ఎస్ఐ రజియా సుల్తానా







(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, ఆగస్టు 28)
మండలంలోని కనపర్తి గ్రామం వద్ద ఉన్న సముద్రం వద్ద వినాయక నిమజ్జనం ప్రదేశాన్ని ఒంగోలు రూరల్ సీఐ ఎన్ శ్రీకాంత్ బాబు, ఎన్జీ పాడు ఎస్ఐ రజియా సుల్తానా లతో కలిసి సందర్శించినారు. అక్కడ వినాయక నిమజ్జనం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఒక ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసినారు. అదేవిధంగా అక్కడికి వచ్చిన నిమజ్జనం చేసే ప్రజలకి ప్రజెంట్ జాగ్రత్తలు తెలిపారు. గ్రామానికి సంబంధించిన ఈత వచ్చిన గజ ఈదగాలని ఏర్పాటు చేయమని తెలియజేసినారు. అట్లాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సిఐ, ఎస్సైకి తెలిపారు. దీంలో ఎన్జీ పాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 28)



మండలంలోని తలమల్ల గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గాలిముట్టి రమేష్, అక్కడే సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న సుజల ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ప్రధాన రహదారి సచివాలయం మలుపు వద్ద కుడి వైపుకు రోడ్డు క్రాస్ చేస్తుండగా వెనక నుంచి మోటార్ సైకిల్ పై వస్తున్న యువకుడు వేగంగాఢీ కొట్టాడు. దీంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. రమేష్ తలకు బలమైనగాయాలు కావడంతో పొదిలి వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం ఒంగోలు తరలించారు. రమేష్ భార్య సృజనకు స్థానికంగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన మరో మోటార్ సైక్లిస్టిక్ నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం పాపయ్య పల్లి గ్రామానికి చెందిన రాచపూడి నాగేంద్రబాబు కూడా తీవ్రంగా గాయపడటంతో ఒంగోలు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

## ప్రతి ఇంటికి ఫ్యామిలీ కార్డు...

'ఫ్యామిలీ కార్డు'ను జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఈరోజు 'ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్' వ్యవస్థపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ఒకే కార్డు విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ కొత్త ఫ్యామిలీ కార్డులో ఆ కుటుంబం పొందుతున్న ప్రభుత్వ పథకాలతో పాటు అన్ని రకాల వివరాలను నమోదు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ఈ సమాచారాన్ని అప్‌డేట్ చేస్తూ, పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబ అవసరాలను నేరుగా తెలుసుకోవాలని, ప్రభుత్వ సహాయం అవసరమైన వారికి తక్షణమే లబ్ధి చేకూరేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "కొన్ని ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అలాంటి వాటిని నివారించేందుకు, అందరికీ ప్రయోజనం కలిగేలా పథకాలను రూపొందించే అంశాన్ని పరిశీలిద్దాం" అని తెలిపారు. రాష్ట్రంలో త్వరలోనే ఒక నూతన జనాభా విధానాన్ని (పాపులేషన్ పాలసీ) కూడా తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇబ్బందుల్లో ఉన్న ఉల్లి రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతుల నుంచి ఉల్లిని తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు నుంచే క్వింటాకు రూ.1,200 చెల్లించి ఉల్లిని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఉల్లి రైతుల పరిస్థితి, ఉల్లి ధరలు ఏ మేరకు ఉన్నాయనే అంశంపై ఈ సందర్భంగా చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఉల్లి పంటకు సంబంధించిన క్రయ విక్రయాల అంశంపై చర్చించారు. ఉల్లి పంట దెబ్బ తిన్న కారణంగా... మహారాష్ట్రలో ఉల్లి పంట ఎక్కువగా ఉన్న కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు తెలిపారు. వచ్చే పది రోజుల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వచ్చే అవకాశం ఉందని సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు. క్వింటా ఉల్లిని రూ. 1,200 చొప్పున కొనుగోలు చేయండి. తక్షణం కొనుగోళ్లు ప్రారంభించాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి నష్టాన్ని భరించాలి. కమ్యూనిటీ హాళ్లను అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టాలి. ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లకు పంపిణీ చేయాలి. ఉల్లికి రేటు వచ్చేంత వరకు కమ్యూనిటీ హాళ్లలో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలి. రైతు నష్టపోకూడదు. వినియోగదారుడు ఇబ్బంది పడకూడదు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

### రైతు బజార్ల ఆధునీకరణకు చర్యలు

రాష్ట్రంలోని రైతు బజార్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని సీఎం మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న రైతు బజార్ల సంఖ్యను పెంచాలని సూచించారు. వీటిని 150 నుంచి 200 వరకూ చేసేలా ప్రణాళిక చేయాలని అన్నారు. దీనిపై సీఎం మాట్లాడుతూ "రైతు బజార్లను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లాలి. మార్కెట్ యార్డుల్లోని 2-3 ఎకరాల భూమిని వినియోగించుకుని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలి. మార్కెట్ యార్డుల్లో వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్ లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయండి. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డు స్థలాలు వినియోగించాలి. ధరల నియంత్రణకు, ద్రవ్యోల్బణం పెరగకుండా ఉండేందుకు ఈ చర్యలు ఉపకరిస్తాయి" అని సీఎం అన్నారు.

## జపాన్‌కు పయనమైన ప్రధాని మోదీ

ఇదే మొదటిసారి. ఆ దేశంలో చివరిసారి 2018లో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌పై అగ్రరాజ్యం విధిస్తున్న సుంకాలను ఇటీవల డ్రాగన్ ఖండించిన విషయం తెలిసిందే.

## 75 ఏళ్ల రిటైర్మెంట్ వ్యాఖ్యలపై స్పష్టతనిచ్చిన ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

ఒక చమత్కారమైన సంఘటనను ఉదాహరించానని, దానిని చాలామంది తప్పుగా అన్వయించుకున్నారని వివరించారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పింగళి జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ సందర్భంగా ఆయనకు సంబంధించిన మూడు, నాలుగు సరదా సంఘటనలను పంచుకున్నానని గుర్తుచేశారు. "మోరోపంత్ చాలా చమత్కారి. ఆయన మాటలతో కుర్చీలోంచి ఎగిరి గంతేసేలా చేసేవారు," అని భగవత్ అన్నారు. పింగళికి 75 ఏళ్లు వచ్చినప్పుడు, మరో సీనియర్ నేత హెచ్.వి. శేషాద్రి ఆయనకు శాలువా కప్పి ఇక బాధ్యతల నుంచి తప్పుకోవాలని సున్నితంగా సూచించిన సంఘటనను తాను సరదాగా చెప్పానని, అంతేకానీ దానిని ఒక నిబంధనగా పరిగణించరాదని ఆయన తెలిపారు. సంఘ్ కార్య పద్ధతిని వివరిస్తూ, "సంఘ్‌లో మేమంతా స్వయంసేవకులం. మాకు ఇష్టం ఉన్నా లేకపోయినా ఒక పని అప్పగిస్తారు. నాకు 80 ఏళ్లు వచ్చినా సరే, శాఖను నడపమంటే నడపాల్సిందే. మాకు ఏది చెప్పారో అది చేస్తాం" అని ఆయన అన్నారు. ప్రస్తుతం తాను సర్ సంఘ్‌చాలక్‌గా ఏకైక వ్యక్తిని అయినప్పటికీ, తన తర్వాత ఆ బాధ్యతలు చేపట్టేందుకు కనీసం 10 మంది సిద్ధంగా ఉన్నారని భగవత్ పేర్కొన్నారు. "సంఘ్ మమ్మల్ని ఎంతకాలం పనిచేయమంటే అంతకాలం పనిచేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని ఆయన పునరుద్ఘాటించారు.

## ఏపీలో వర్షాలు.. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి

చోట్ల మినహా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు ఆయనకు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని అధికారులకు గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలోనూ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## వాణిజ్యం ఇప్పుడో ఆయుధం టారిఫ్‌లపై రఘురాం రాజన్ కీలక వ్యాఖ్యలు

అమెరికాకు ఆదాయం సమకూరుతుందని ఆలోచిస్తున్నారు. అయితే, దీని వల్ల సొంత ప్రజలకే నష్టం జరుగుతుందన్న విషయాన్ని గుర్తించట్లేదు. సైనిక శక్తిని ఉపయోగించలేని సందర్భాల్లో టారిఫ్‌లను తమ బలప్రయోగం కోసం ట్రంప్ వినియోగించుకుంటున్నారు" అని రాజన్ పేర్కొన్నారు.

## గత ప్రభుత్వం రూ.400 కోట్లు ఖర్చు చేయలేక.. హంద్రీనీవాను పక్కన పడేసింది: ఆనం

రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం రూ.400 కోట్లు ఖర్చు చేయలేక హంద్రీనీవా ప్రాజెక్టును పక్కన పడేసిందని.. కూటమి ప్రభుత్వం దాన్ని పూర్తి చేసిందని చెప్పారు. నెల్లూరులో మీడియాతో ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడారు. "కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు పూర్తవుతున్నాయి. సోమశిలకి 18,750 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రస్తుతం సోమశిల, కండలేరులో 150 టీఎంసీల నీటిని నిల్వ చేస్తాం. గత ప్రభుత్వం సోమశిల నుంచి కండలేరు ఫ్లడ్ ఛానల్ సామర్థ్యం 12 వేల క్యూసెక్కుల నుంచి 24 వేలకి పెంచుతామంది. మాజీ సీఎం జగన్, మాజీ మంత్రి ఆలోచన లేకుండా కమీషన్ల కోసం టెండర్లు పిలిచారు. పనులు మధ్యలోనే ఆపేశారు. సోమశిల హైలెవల్ కెనాల్ కోసం అవసరమైన భూసేకరణకు సీఎం చంద్రబాబు నిధులిచ్చారు. జిల్లాలో 40 పంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.12.8కోట్ల నిధులు ఇచ్చారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.50కోట్లు కేటాయించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి జిల్లా ప్రజల తరుపున కృతజ్ఞతలు" అని ఆనం అన్నారు.

## విశాఖలో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్

ముంబయికి రెండు రెట్ల సామర్థ్యంతో రూపుదిద్దుకోనుంది.

హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ తరహాలో విశాఖలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) హబ్‌ల ఏర్పాటుకు అందులో చోటు కల్పించనుంది. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తున్న ప్రభుత్వం.. వాటిని అందిపుచ్చుకోవడానికి ఈ డేటా సిటీపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో ఐటీ రంగం అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంది. ఐటీ మంత్రి లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా 'డేటా సిటీ' రూపుదిద్దుకోనుంది. విశాఖకు వచ్చే ఐటీ ఆధారిత కంపెనీలకు డేటా సిటీని కేంద్రంగా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన.

# వ్యవసాయంలో సాంకేతికత యువతకు ఉపాధి

**కూటమి పాలనలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం**

**కిసాన్ డ్రోన్‌ను పంపిణి చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 28)
కూటమి పాలనలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మగా మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం గిద్దలూరు మండలం, దిగువమెట్ట తాండా గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో తాండాలో వెనుకబడిన షెడ్యూల్ క్యాస్ట్ కు చెందిన శ్రీరామ కిసాన్ ఎఫ్ఎంబి గ్రూప్ కన్వీనర్ కాట్రావత్ మాధవ నాయక్, వారి గ్రూప్ సభ్యులకు 80% రాయితీ పై కిసాన్ డ్రోన్‌ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి, పొలంలో డ్రోన్ ను ఆపరేట్ చేశారు. గ్రామాల్లోని యువతకు ఉపాధి కల్పన మరియు వ్యవసాయ రంగంలో సాంకేతికతకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లోని యువతకు వ్యవసాయ యాంత్రికరణ పై శిక్షణ అందించి రూ.9 లక్షల 80 వేల విలువ చేసే "డ్రోగో డ్రోన్" ను, కేవలం రూ. 2 లక్షలకే అందచేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొవాలన్నారు. రాష్ట్ర సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తూ రాష్ట్రంలో అన్నీ వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ళ ప్రతాప్‌రెడ్డి, హనుమంతరెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, సర్పంచులు కడియం శేషగిరి, కర్నాటి రామసుబ్బారెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ నాయక్, శ్రీనివాస నాయక్, దప్పిలి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ రమణారెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు (ఇంచార్జ్) కె. రాజశ్రీ, ఆరు మండలాల వ్యవసాయ అధికారులు విజయ భాస్కర్ రెడ్డి. మహబూబ్ భాష, అబ్దుల్ రఫీక్, షేక్ మొహమ్మద్, శివ గంగ ప్రసాద్, మెర్సీ, సిబ్బంది, కూటమి శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.






## రైతులంతా ఈ పంట నమోదు చేయించుకోవాలి

### ఏవో వెంకటేష్

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 28)
మండలంలోని గుండ్లసముద్రం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులంతా ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు వేసిన పంట పొలాలన్నీ పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ పంట నమోదు వలన రైతులకు మద్దతు ధర, నష్టపరిహారం, ఇన్సూరెన్స్, సున్నా వడ్డీ రాయితీ తదితర పథకాల అమలుకి పంట నమోదు తప్పనిసరి అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు · తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రూ.28,116

## పలికిన అమ్మవారిశాల గణపతి లడ్డు

### లడ్డును దక్కించుకున్న షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్, జిల్లా ఏపిడబ్ల్యుజెఎఫ్ ఉపాధ్యక్షులు రాధాకృష్ణ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 28)
వినాయక చవితి సందర్భంగా పొదిలి ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ఆవరణలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తొలి రోజు పూజ కార్యక్రమాల అనంతరం లడ్డు వేలం పాట ఘనంగా నిర్వహించారు. ఈ వేలం పాటలో వాసవి అమ్మవారి, గణనాధుడి వద్ద ప్రత్యేక పూజలు అందుకున్న గణేష్ లడ్డును షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్, ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఓబులశెట్టి రాధాకృష్ణ, మోహన సుందరి దంపతులు రూ.28,116 కి దక్కించుకున్నారు.





## ప్రభుత్వ పథకాలకు అవసరమైన భూములు గుర్తించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)
ప్రభుత్వ పథకాలకు అవసరమైన భూములను త్వరగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశము భవనం నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ఇందులో పాల్గొన్నారు. పీఎం కుసుమ్ సోలార్ విద్యుత్ ప్లాంట్స్, ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు భూముల గుర్తింపు, యూరియా లభ్యత - అపోహల తొలగింపు, పెన్షన్ల వెరిఫికేషన్ - అర్హులకు కొనసాగింపు, భూగర్భ నీటి మట్టం పెంపు, జిల్లా జువైనల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు, తదితర అంశాలపై సంబంధిత జిల్లాల వారీగా సీ.ఎస్. సమీక్ష నిర్వహించారు. అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టం చేశారు. పెన్షన్ల వెరిఫికేషన్ పై అప్పీల్ చేసిన వారికి కూడా సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆయన చెప్పారు. కాగా, పీ.ఎం.కుసుమ్ సోలార్ ప్లాంట్ల నిర్మాణానికి భూముల గుర్తింపును వేగవంతం చేశామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. దొనకొండ మండలం బాధాపురం గ్రామంలో ఎయిర్ పోర్టు నిర్మాణానికి 2149 ఎకరాల భూములను ఇప్పటికే గుర్తించామన్నారు. జిల్లాలో సాగుకు అవసరమైన స్థాయిలో యూరియా అందుబాటులో ఉన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అక్రమంగా నిలువ ఉంచినా, అధిక ధరలకు



## ప్రజలిచ్చిందే 'రెడ్ బుక్'

### ఎక్సైజ్ శాఖ రాష్ట్రమంత్రి కొల్లు రవీంద్ర

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)
వైసిపి పాలనలో ఇబ్బంది పడ్డ రాష్ట్ర ప్రజలు లోకేష్‌కు ఇచ్చిన ఫిర్యాదులే రెడ్‌బుక్ అని, ఇది తెలుగుదేశం పార్టీ వారు రాసుకున్న బుక్ కాదని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం ఒంగోలుకు విచ్చేసిన మంత్రికి ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేబి రెస్టారెంట్‌లో మీడియాతో మంత్రి మాట్లాడుతూ వైసిపి పాలనలో విసిగి వేసి పోయిన ప్రజలు రెడ్ బుక్ రూపంలో తమ బాధలను, వైసీపీ వేధింపులను లోకేష్ బాబు ఎదుట విన్నవించుకోవడంతో ఎవరైతే తప్పులు చేశారో, అవినీతికి పాల్పడ్డారో, వాటిల్లో ఇన్వాల్వ్ అయ్యారో వారే ఒక్కొక్కరుగా అరెస్టు అవుతున్నారన్నారు. వాళ్లు చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఏరి కోరి తెచ్చుకున్న శ్రీ లక్ష్మి నే నేడు వారి నాయకులు విమర్శిస్తున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలన ఎంత ఫెయిల్యూర్ అదే విషయం ఈ ఘటన ద్వారా తెలుస్తుంది అన్నారు. తమ పాలనలో అధికారులు పారదర్శకంగా పనిచేస్తున్నారన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా గుంతలు పూడ్చామని, సిమెంట్ రోడ్లు వేసామని, కేంద్రం నుండి అధిక నిధులు రాబట్టి పోలవరం నిర్మిస్తున్నామని, విశాఖ ఉక్కును నిలబెట్టుకున్నామని, రాయలసీమను అభివృద్ధి బాటలో పయనింప చేస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి వెంట ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి యన్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల పింఛన్ల పై వైసీపీ అసత్య ప్రచారాలు

### దేశంలో ఎక్కడాలేని విధంగా రూ. 33 వేల కోట్లతో 65 లక్షల మందికి పింఛన్లు
### ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కూటమి అమలు చేస్తోంది
### మంత్రి లోకేష్ హామీ ప్రకారమే మెగాడిఎస్సీ తో పోస్టుల భర్తీ
### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 28)
దివ్యాంగులకు ఇచ్చే పింఛన్ల విషయంలో వైసీపీ నేతలు అసత్యాలు చెబుతూ విష ప్రచారం చేస్తున్నారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అద్దంకి నియోజకవర్గంలో గురువారం మంత్రి గొట్టిపాటి వివిధ ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. నిర్మాణం పూర్తి చేసుకున్న రోడ్లను ప్రారంభించారు. ముందుగా జార్లపాలెం - చెరువుకొమ్ముపాలెం తారురోడ్డును రూ. కోటి వ్యయంతో నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, అలాగే అద్దంకి -కొణికి రోడ్డు నుంచి దాసుల కాలనీ వరకు రూ.30 లక్షల సీసీ రోడ్డును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అనంతరం 35 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... గత 15 నెలల్లో అభివృద్ధి అంటే ఏంటో కూటమి ప్రభుత్వం చూపించిందని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అమలు చేయకుండా వదిలేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తోందన్నారు. దివ్యాంగుల పింఛన్ల విషయంలో అసలైన లబ్ధిదారులకు నష్టం కలిగేలా వైసీపీ నేతలు అసత్యాలతో విష ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. పింఛన్లపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన దివ్యాంగులు ఎవరికీ పింఛన్లు

## అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండ

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఆగస్టు 28)
అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటూ, ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో 101 మంది లబ్ధిదారులకు రూ.57.70 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



# ఉపాధ్యాయుడు మౌలాలికి గౌరవ ప్రశంసా పత్రం



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 28)
లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మౌలాలి భారత ప్రభుత్వం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నుండి గౌరవ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆగస్టు 2 నుండి 15 వరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రచారానికి స్వచ్ఛందం గా పాల్గొని, భారత జాతీయ జెండాను గౌరవంగా ఎగురవేయడానికి, ఐక్యతా స్ఫూర్తిని నింపడానికి, ప్రతి ఇంటిలో తిరంగాను ఎగురవేయమని ప్రోత్సహించడం,నియమావళి ప్రకారం జాతీయ జెండాను ఎగురవేయడంలో విద్యార్థులకు,ప్రజలకు అవగాహన కల్పించడం, జాతీయ జెండాలను ఉచితంగా పంపిణీచేసి లిహర్ పుర్ తిరంగా కార్యక్రమం విజయవంతంగా పూర్తిచేసినందుకు గుర్తింపుగా భారత ప్రభుత్వం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నుంచి సర్టిఫికెట్ ఆఫ్ హానర్ అధికారిక ధృవీకరణ పత్రాన్ని పోర్టల్ ద్వారా అందుకున్నట్లు ఉపాధ్యాయుడు మౌలాలి తెలిపారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయుడు మౌలాలి తెలిపారు.

# క్రీడలకు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

### హిట్ జోన్ ఇండోర్ క్రీడా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 28)
రాష్ట్రంలో క్రీడలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఔత్సాహిక క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం అద్దంకి పట్టణం, శింగరకొండ రోడ్‌లోని హిట్ జోన్ ఇండోర్ క్రీడా కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. నెట్ క్రికెట్‌తో సహా, షటిల్, ఇతర ఇండోర్ గేమ్స్ కోసం అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దిన ఈ హిట్ జోన్ సెంటర్‌ను అద్దంకి ప్రజలు, యువతీ యువకులు, క్రీడాకారులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిట్ జోన్ నిర్వాహకులు, స్థానిక కూటమి నాయకులు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాలను పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్ రాఘవయ్య





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 28)
స్థానిక పశు వైద్యశాలను మార్కాపురం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాఘవయ్య గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ రాఘవయ్య మాట్లాడుతూ పశుగ్రాశం విత్తనాలు రైతులకు పంపిణి చేయాలనీ, వర్షాకాలం పశువులకు వ్యాధుల గురించి రైతులకు అవగాహనా కల్పించాలని, బ్లాంకెట్ సర్వే నిర్వహించలని, సమీక్ష సమావేశంలో సలహాలు, చూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొదిలి పశువైద్య శాల అసిస్టెంట్ డైరెక్టర్ పి. వేణు, మర్రిపూడి వెటర్నరీ డాక్టర్, యం. మణిశేఖర్, కాకర్ల వెటర్నరీ డాక్టర్ పెరయ్య, మండల పశు వైద్య సహాయ సిబ్బంది, మండల పారా సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.28,116 పలికిన అమ్మవారిశాల గణపతి లడ్డు









వేలంపాట అనంతరం స్వామి వారి లడ్డును పొదిలి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు (జిసి), జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గునుపూడి భాస్కర్, మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు యక్కలి శేషగిరిరావు చేతుల మీదుగా లడ్డూను అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రాధాకృష్ణ కుటుంబానికి లడ్డు దక్కించుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ వాసవి అమ్మవారు, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు మెండుగా ఉండడంతో వేలంలో తమ కుటుంబానికి లడ్డు దక్కిందన్నారు. వాసవి అమ్మవారు, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తమ కుటుంబానికి ఎళ్ళవేళలా ఉండాలని వారిని కోరుకున్నట్లు తెలిపారు. చివరగా లాటరీ ద్వారా ఎంపికైన వారికి చీరలు, ఇతరత్రా వస్తువులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో శివాలయం ప్రతిపాది ఛైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య, పొదిలి ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య మహిళలు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పింఛన్ల పై వైసీపీ అసత్య ప్రచారాలు





ఆగలేదని, ఎవరివీ తొలగించలేదని స్పష్టం చేశారు. పింఛన్ల పెంపు విషయంలో రూ.2 వేల నుంచి రూ.3 వేల పెంచడానికి జగన్ కు 5 ఏళ్లు పట్టిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఒక్క సంతకంతోనే రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ పెంచారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి రూ.33 వేల కోట్లతో పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఇంత పెద్ద సంఖ్యలో పింఛన్లను పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇప్పటికే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం, స్త్రీ శక్తి వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి పేదలకు ఐదు రూపాయిలకే పౌష్టిక ఆహారం అందిస్తున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పథకాలకు అవసరమైన భూములు గుర్తించాలి



విక్రయించినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. భూగర్భ నీటిమట్టం పెంచేలా డ్వామా, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో నీటి సంరక్షణ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, డి.ఆర్.డి.ఏ. పి.డి. నారాయణ, ఐ.సీ.డీ.ఎస్. పీ.డీ. సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండ



మంత్రి మీడియాతో మాట్లాడుతూ, వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. బిల్ క్రింటన్ పౌండేషన్, టాటా పౌండేషన్ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ ఆరోగ్యం చేసి ప్రతి పౌరునికి అవసరమైన వైద్య సేవలను అందించి వైద్య ఖర్చు తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. గడచిన ఏడాది కాలంలో కొండపి నియోజకవర్గంలో 732మంది లబ్దిదారులకు 6కోట్ల 31 లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. అనర్హుల పించన్లు తొలగించమని అన్నీ వర్గాల ప్రజల నుండి విజ్ఞప్తులు అందడంతో పరిశీలన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, అర్హులైన ఏ ఒక్కరి పింఛన్ తొలగించడం జరగదని మంత్రి స్పష్టం చేసారు. రైతులకు సకాలంలో సరిపడా యూరియా పంపిణీ చేస్తున్నామని అలాగే, బర్లీ పొగాకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందన్నారు. పొగాకు రైతులకు అదనపు రుసుం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండగా ఉందని మంత్రి తెలిపారు.

# ప్రతీ ఇంటికి తాగునీరు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### జలజీవన్ మిషన్ పనులు ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 28)
ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీటిని అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం గిద్దలూరు మండలం దిగువమెట్ట తాండా గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా



ఇంటింటికీ మంచినీటిని అందించే పైపులైన్ పనులను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రారంభించారు. మొదటగా పూజా కార్యక్రమంలో పాల్గొని, టెంకాయ కొట్టి జేసీబీ ద్వారా పనులను ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని అందులో భాగంగానే జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు అందించటమే తమ లక్ష్యమన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏడాది పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందడుగు వేసిందన్నారు. గత పాలకులు రాష్ట్రంలో సంక్షోభం సృష్టిస్తే, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వచ్చామన్నారు.. సూపర్ సిక్స్ పథకాల అమలుతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, హనుమంత రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, సర్పంచులు కడియం శేషగిరి, కర్నాటి రామసుబ్బారెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ నాయక్, శ్రీనివాస నాయక్, దప్పిలి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ రమణారెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు (ఇంచార్జ్) కె. రాజశ్రీ, ఆరు మండలాల వ్యవసాయ అధికారులు విజయ భాస్కర్ రెడ్డి. మహబూబ్ భాష, అబ్దుల్ రఫీక్, షేక్ మొహమ్మద్, శివ గంగ ప్రసాద్, మెర్సీ, సిబ్బంది కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# బషీర్ బాగ్ అమరవీరుల స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటానికి శ్రీకారం చుట్టాలి

## వామపక్షాల పిలుపు

### అదాని, అంబానీల ఏజెంట్‌గా చంద్రబాబు

### ఆదాని, అంబానీల కోసం జగన్, చంద్రబాబు మిలాఖత్









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)**

ఆంధ్రప్రదేశ్‌లో మరో విద్యుత్ పోరాటానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం వచ్చిందని వామపక్ష పార్టీలు స్పష్టం చేశాయి. విద్యుత్ సంస్కరణలు విరమించకుంటే, ప్రజాగ్రహంతో ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని నేతలు ఘాటుగా హెచ్చరించారు. ప్రకాశం భవన్ వద్ద గురువారం జరిగిన 'ప్రతిజ్ఞా దినం' కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు 25 ఏళ్ల క్రితం బషీర్ బాగ్ విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాల స్వామిలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు జి రమేష్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎం ఎస్ సాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు జీతగానిగా విద్యుత్ సంస్కరణలు తెచ్చిన చంద్రబాబు మరోసారి అదే దారిలో నడుస్తున్నాడని దుయ్య బట్టారు. కేంద్రం అండతో రాష్ట్రాన్ని ఆదానీ, అంబానీల అడ్డాగా మారుస్తున్నాడని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని పిలుపు ఇచ్చిన చంద్రబాబు, అధికారంలోకి వచ్చి వాటినే అమలు చేయడం సిగ్గుచేటు అని విరుచుకుపడ్డారు. స్మార్ట్ మీటర్లను అనుమ తించబోమని ప్రభుత్వం స్పష్టంగా ఎందుకు చెప్పలేకపోతోందని ఆమె ప్రశ్నించారు. ఈ మౌనం వెనుక అదానీ, అంబానీ ప్రయోజనాలే ఉన్నాయని ప్రజలకు అర్థం అవుతోంది అని ఆరోపించారు. సూర్యఘర్ పథకం పేరిట కోట్లాది రూపాయల డ్వాక్రా నిధులను మళ్లించే కుట్ర జరుగుతోందని ఆమె ఆరోపించారు. చిన్న పరిశ్రమలకు ఇచ్చే రాయితీలు తొలగించడం, విద్యుత్ సంస్థలను దివాళా తీయించి కార్పొరేట్లకు అప్పగించడం - అన్నీ కార్పొరేట్ల ప్రయోజనం కోసమే అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలతో ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపు నిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ యువగళం, పెద్ద గళం ' పేరుతో స్మార్ట్ మీటర్లు పగులగొట్టమని పిలుపునిచ్చిన చంద్రబాబు, లోకేష్ నోళ్లా లేక తాటిమట్టలా? అని ప్రశ్నించారు రూ.1750 కోట్లతో అమెరికాలో అదానీతో ఒప్పందం కుదుర్చుకున్న జగన్‌ను జైలుకు ఎందుకు పంపలేకపోతున్నారు? డబుల్ ఇంజిన్ సర్కార్, జగన్ కలిసి ఆదానీకి అండగా నిలుస్తున్నారని దుయ్య బట్టారు. దమ్ముంటే జగన్‌ను జైలుకు పంపండి అని సవాల్ విసిరారు. సిపిఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి మాట్లాడుతూ అదానీతో 1750 కోట్ల ఒప్పందం, మరోవైపు ప్రజలపై రూ.1.25 లక్షల కోట్ల భారం, ఇది ప్రభుత్వానికి సులభమా? ట్రాన్స్ఫార్మర్ల కొనుగోళ్లలోనూ కోట్ల రూపాయల అవినీతి జరిగింది. 60 వేల విలువ గల ట్రాన్స్ఫార్మర్‌ను జగన్ రూ.1.30 లక్షలకు, చంద్రబాబు రూ.1.40 లక్షలకు కొనుగోలు చేశారు. ఇది స్పష్టమైన దోపిడి" అని ఆరోపించారు. సిపిఎంఎల్ నాయకులు ఆర్.మోహన్ మాట్లాడుతూ ఇండోసోల్ కంపెనీకి భూములు అప్పగించేందుకు కరేడు గ్రామాన్ని పోలీసులతో అష్టదిగ్బంధనం చేయించడం ప్రభుత్వ తంతు అని దుయ్యబట్టారు. సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేటర్ కోసం పనిచేస్తున్నాయని, వీరి విధానాలపై వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు సాగాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె.మాబు మాట్లాడుతూ భారతదేశంలో మొదటి విద్యుత్ సంస్కరణల ప్రయోగశాల ఆంధ్రప్రదేశ్ అన్నారు. 25 ఏళ్ల క్రితం 9 వామపక్ష పార్టీలు చేపట్టిన పోరాటం ఫలితంగా 20 ఏళ్ల పాటు విద్యుత్ జోలికి ఏ ప్రభుత్వం పోలేదని, ఇప్పుడు మళ్లీ అదే చరిత్ర పునరావృతమవుతుందిఅని గుర్తుచేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్ నారాయణ మాట్లాడుతూ గత పోరాట ఫలితంగా ప్రజలకు 20 ఏళ్ళు ఉపశమనం లభించిందని, జగన్ ప్రభుత్వం ట్రూ-అప్ చార్జీలతో కొత్త సంస్కరణలు తెచ్చిందన్నారు. ఎన్నికల్లో చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి ఇప్పుడు మరోసారి సంస్కరణలకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు, చివరికి ఇంటి బాట బట్టడం ఖాయం అని ఘాటు వ్యాఖ్య చేశారు. సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఆరు రకాల విద్యుత్ భారాలు మోపిందని. ప్రజలను దోచుకోవడమే అజెండా అని ఆరోపించారు. తొలుత కార్యక్రమంలో జి ఈశ్వరయ్య రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు నేతృత్వంలో మరో విద్యుత్ ఉద్యమం చేపట్టాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రమేష్, జిల్లా కమిటీ సభ్యులు వి.బాలకోటయ్య, కె.రమాదేవి, సీనియర్ నాయకులు పమిడి వెంకట్రావు, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎస్ లలిత కుమారి, న్యూ డెమోక్రసీ నాయకులు బి పద్మ, ఎల్ రాజశేఖర్, సిపిఐ నాయకులు శ్రీరామ్ శ్రీనివాస్, ప్రకాష్ రావు, సిపిఎం నాయకులు జి శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, టి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కొలువు దీరిన గణ నాథులు

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 28)**





వినాయక చవితి సందర్భంగా మండలంలోనీఅన్ని గ్రామాల్లో గణనాథులు కొలువు తీరారు. మండల కేంద్రమైన తర్లుపాడులో ఆర్యవైశ్య సంఘం యూత్, రెడ్డి, యూత్, యాదవ యూత్, ముదిరాజ్ యూత్ ల ఆధ్వర్యంలో వినాయకచవితిని పురస్కరించుకొని యూత్ సభ్యులు, మరియు భక్తులు ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ అంగరంగ వైభవంగా మీర్మిట్లు గొలిపేవిద్యుత్కాంతులతో కూడిన మందిరాలనుఏర్పాటు చేసి వైభవంగా గణేష్ ని పాటలతో భక్తులను ఒకరిని మించి మరొకరు ఆకర్షించేందుకు వివిధ రకాల ఆకర్షనీయమైన బహుమతులను ఏర్పరిచి మండల స్థాయిఅన్ని గ్రామాల్లోపోటితత్వంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతోగ్రామాలన్నీ సందడివాతావరణాన్ని తలపింపచేస్తున్నాయి. ఈ కార్యక్రమాలలో తొలుత పూజల లో విగ్రహదాతలు వారి కుటుంబీకులు, భక్తులు, గణేష్ యూత్ సభ్యులు, ఆయా గ్రామాలకు చెందిన పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి మధుకర్‌తో బీజేపీ నాయకుల సమావేశం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)**

విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, సంఘటనా మంత్రి మధుకర్ జీ విజయవాడలో నా పూర్వ పార్టీ సహచరులు బిజెపి హెడ్ క్వార్టర్స్ పార్టీ ఆఫీసు ఇంచార్జి శ్రీనివాసరాజు, బిజెపి స్టేట్ ఆఫీస్ సెక్రటరీ పవన్ మిత్రుడు బిజెపి సీనియర్ నాయకులు ముప్వల సుబ్బయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీకి సంబంధించిన పలు విషయాల పై రాష్ట్ర అధ్యక్షులు మధుకర్ జీతో ఉమ్మడిగా చర్చించారు.

## రికార్డులు తనిఖీ చేసిన డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 28)**

కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం పొన్నూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులను తనిఖీ చేసి పోలీస్ సిబ్బంది యోగక్షేమాలు తెలుసుకున్నారు. డిఎస్పి మాట్లాడుతూ వినాయక చవితి ఊరేగింపు కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా జాగ్రత్తగా చూసుకోవాలని, శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో మహిళా పోలీసులతో మాట్లాడి గ్రామాల్లో జరుగుతున్న విషయాలు తెలుసుకున్నారు. డీఎస్పీ వెంట కొండేపి సీఐ సోమశేఖర్, ఎస్ఐ అనుక్ ఉన్నారు.

## దివ్యాంగుల ప్రేమ వివాహానికి అండగా నిలిచిన చల్లా రామయ్య



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 28)**

బాపట్ల పట్టణంలోని రిజిస్టర్ ఆఫీసు రోడ్డులో పర్చూరు మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన, ఇంకొల్లు మండలం పూసపాడు గ్రామానికి చెందిన దివ్యాంగులైన బొట్టు గంగాధర్, బడుగు శిరీష (సుందరమ్మ)లు ఎంతో కాలం నుంచి ప్రేమించుకుంటూ గురువారం నాడు ప్రేమ వివాహం చేసుకుంటున్నందుకు వారికి ఎంతో అండగా నిలిచి బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగులు విభాగం అధ్యక్షులు, సంచారజాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య, జిల్లా దివ్యాంగుల నాయకులు మంచి సహకారంతో ప్రేమ దివ్యాంగులు బొట్టు గంగాధర్, శిరీషలకు దండలు మార్పించి వివాహం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య విలేకరులతో మాట్లాడుతూ మా దివ్యాంగులైన గంగాధర్, శిరీషలకు ఈ కూటమి ప్రభుత్వము ప్రభుత్వం నుంచి మ్యారేజ్ ఫండ్ కల్పించాలని అలాగే జిల్లా ఎస్పీ, బాపట్ల డిఎస్పీ వివాహ విషయంలో దివ్యాంగుడు గంగాధర్ అన్న శ్రీనివాసరావు నీవు వివాహం చేసుకుంటే చంపుతానని అతను గంగాధర్‌ను కొట్టడం జరిగిందని ఈ విషయం మా దృష్టికి రాగా జిల్లా హెడ్ క్వార్టర్‌కు రావడం జరిగిందని తెలిపారు. ఈ మేజర్ దివ్యాంగుల వివాహానికి అడ్డుపడుతున్న వీరిని 2016 దివ్యాంగుల హక్కుల చట్టం 92 ఆక్ట్ కింద వారికి రక్షణ కల్పిస్తూ పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని చల్లారామయ్య కోరాటం జరిగింది. అనంతరం చల్లా రామయ్య వివాహం చేసుకున్న శిరీష గంగాధర్‌లతో దివ్యాంగుల నాయకులు అందరూ బాపట్ల డిఎస్పీ ని కలిసి సమస్యను తెలియజేశారు. బాపట్ల డిఎస్పీ వెంటనే స్పందించి పర్చూరు సిఐని మీరు కలవండి నేను సహకరిస్తాను సిఐ తో ఫోన్లో మాట్లాడతానని తెలియజేయడం జరిగిందని మేము కూడా వివాహం చేసుకున్న దివ్యాంగుల జంటతో పరుచూరు సిఐని కలవడం జరిగిందని ఈ సందర్భంగా చల్లా రామయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకులు మల్లెల మౌనిక, షేక్ అమీర్ బాషా, ఎం నాయక్, ప్రకాష్, ఆసోది రామిరెడ్డి, ఆట్ల శ్రీనివాసులరెడ్డి, జోసఫ్, ఉష, డి రూబెన్, వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శన



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)**

రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి విజయ్‌కుమార్ (రిటైర్డ్ ఐఏఎస్) సౌత్ కోస్టల్ జిల్లాలలోని ప్రకాశం జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు, గుంటూరు, బాపట్ల, నెల్లూరు జిల్లాల ప్రాజెక్ట్ మేనేజర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో పాటు ప్రకాశం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి పాల్గొన్నారు. మొదట నాగులుప్పలపాడు మండలం బి నిడమానూరు గ్రామంలో రైతు ఎం అనుపమ 7 ఎకరాల్లో పీఎండీఎస్ సాగును, అనంతరం పోతవరం గ్రామంలో పి శేషారావు మొక్కజొన్న క్షేత్రాన్ని వీక్షించారు. తదుపరి రైతు సేవా కేంద్రంలో విజయ్‌కుమార్ రైతులతో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పర్యావరణానికి మేలు చేస్తుంది. రైతుల ఖర్చులు తగ్గి, మంచి లాభాలు వస్తాయి. రసాయన ఎరువులు, మందులు మానుకుని జైవ పద్ధతులు అవలంబించాలి అని సూచించారు. తరువాత ఒంగోలు మండలం కొప్పోలు గ్రామంలో మాధురి డ్రై ప్యాడి క్షేత్రాన్ని కూడా వీక్షించారు. అనంతరం కలెక్టరేట్ సిసి హాల్లో సౌత్ కోస్టల్ ఐదు జిల్లాల ప్రాజెక్ట్ మేనేజర్లతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిఎల్ గోపీచంద్, సౌత్ కోస్టల్ జిల్లాల ప్రాజెక్ట్ మేనేజర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## కరేడు గ్రామంలో స్మార్ట్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 28)**

మండల పరిధిలోని కరేడు గ్రామంలోని శివాలయం సెంటర్ నందు గురువారం రోజున కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలులో భాగంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రెవెన్యూ తరఫున స్మార్ట్ కార్డ్స్ పంపిణీ బూత్ నం.225 నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ సుధాకర్, మద్దెల చంద్ర, రేగలగడ్డ బాలాజీ, కొల్లి కార్తీక్, మొదలగు తెలుగుదేశం కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని వార్డు లోని ప్రజలకు కార్డుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ప్రజలందరూ ఈ స్మార్ట్ కార్డ్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆనందంతో కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# పట్టణ ప్రజల పెరుగుదలకు అనుగుణంగా మౌలిక కల్పనకు కృషి

**రూ.1.70 కోట్ల నిధులతో రోడ్డు వైండింగ్,సెంట్రల్ డివైడర్ పనులకు శంకుస్థాపన**

**రూ.74.50 లక్షలతో సీసీ కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**ప్రజలందరూ పట్టణ అభివృద్ధికి సహకరించాలి**

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 28)

పట్టణ ప్రజల పెరుగుదలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి సెయింట్ పీటర్ స్కూల్ వరకు 1.70 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు వెడల్పు, సెంట్రల్ డివైడ్ మరియు 74.50 లక్షల రూపాయలతో కోటారెడ్డి నగర్ వద్ద గల హీరో షోరూం వద్ద నుండి వాసవి నగర్ కల్వర్టు వరకు సి.సి కాలువ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం అధికారులు పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు ఈ రోడ్డు వెడల్పు సెంట్రల్ డివైడ్ పనులకు శంకుస్థాపన చేయటం చాలా ఆనందంగా ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలోని కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో కందుకూరు పట్టణం అభివృద్ధి వైపుగా దూసుకెళ్తుందని తెలిపారు. శాసనసభ్యుడిగా నన్ను గెలిపించిన ప్రజలకు నియోజకవర్గాన్ని



అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందటానికి కృషి చేస్తానని తెలిపారు. కందుకూరు పట్టణ ప్రజల అవసరాల తగ్గట్లు నూతనంగా రోడ్ల వెడల్పు, డివైడర్, కాలువలు నిర్మాణం పనులు చేపడుతున్నందువలన ప్రజలందరూ సహకరించి పట్టణ అభివృద్ధికి తమ వంతు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే హీరో మోటార్స్ షోరూమ్ మధ్య నుంచి నూతనంగా నిర్మిస్తున్న కాలువ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే వారికి పట్టణ ప్రజలు పార్టీ నాయకులు అధికారులు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.అనూష, మున్సిపల్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ పార్టీ నాయకులు చల్లా నాగేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు , చదలవాడ కొండయ్య, షేక్ రఫీ బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ నజీర్, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, రావి వెంకటేశ్వర్లు, మహర్షి శ్రీను, షేక్ సలాం, షేక్ రూబీ, కల్లూరి శైలజ, సయ్యద్ అహ్మద్ బాషా, షేక్ మున్న, చనమాల శ్రీధర్, సుదర్శి శ్యామ్, షేక్ మూస, చుండి అక్కయ్య, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, గొంది నర్సింగరావు, అత్తంటి శ్రీహరి నాయుడు కొత్తూరి వెంకట సుధాకర్, వడ్డెళ్ళ వెంకట్రావు, అశ్విని సుధారాణి, కంసాని మయూరి, ఎస్తేరమ్మ, అన్ని వార్డు అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో అక్రమాలకు చెక్

**స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 28)

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో అక్రమాలకు చెక్ పెట్టవచ్చునని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు తెలిపారు. వలేటివారిపాలెం మండలంలోని తన స్వగ్రామైన బడేవారిపాలెం గ్రామంలో గురువారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని, గ్రామంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా స్వయంగా కలవచ్చని తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు తావు లేకుండా పారదర్శకతకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అన్నారు. అందులో భాగంగా పేదలకు అన్ని అవసరాలకు ఉపయోగపడే విధంగా రైస్ కార్డులు స్థానంలో క్యూఆర్ కోడ్ ఉండే స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.. ప్రభుత్వం అత్యంత పకడ్బందీగా స్మార్ట్ రేషన్ కార్డులు రూపొందించింది అన్నారు.. కార్డు దారుల బయోమెట్రిక్ ఓటిపి ద్వారా కార్డు పొందవచ్చునన్నారు.. ఇప్పుటి వరకు రైస్ కార్డులో ఆ కుటుంబానికి చెందిన సభ్యులందరి ఫోటో ఉండేదని ఇప్పుడు ఆస్థానంలో కుటుంబ యజమాని ఫోటో ఉంటుందని ఇతర కుటుంబ సభ్యుల పేర్లు మాత్రమే నమోదు చేస్తారని తెలిపారు. గతంలో రేషన్ కార్డు పై అధికారంలో ఉండే సీఎం ఫోటోలు ఉండేవని స్మార్ట్ కార్డులో ప్రభుత్వ చిహ్నం మాత్రమే ఉంటుందన్నారు ప్రస్తుతం ఇవ్వనున్న స్మార్ట్ కార్డులు బ్యాంక్ డెబిట్ కార్డులు తరహాలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో నయీం అహ్మద్, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సింహాద్రి, పార్టీ నాయకులు పొడపాటి నరసింహం, ఇంటూరి శంకరయ్య, కృష్ణ, గురజాల బెంజిమెన్, వలేటి లక్ష్మీనరసింహం, గుత్తా మహేశ్వర రావు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మట్టితో తయారు చేసిన గణేశుని పూజిద్దాం

**పర్యావరణాన్నిరక్షించుకుందాం**

**లయన్స్ క్లబ్ డైరెక్టర్ కెవి జగన్ బాబు**





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 28)

మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక బస్టాండ్ కేంద్రంలోసామాజిక కార్యకర్త, లయన్స్ క్లబ్డైరెక్టర్ మరియు మండల పరిషత్ ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులు కశెట్టి వెంకట జగన్ బాబు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఉచిత వినాయక మట్టివిగ్రహాల పంపిణీలో భాగంగా ఈఏడాది కూడా వినాయక చవితి పండుగను పురస్కరించుకొని సుమారు150 బంకమట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను పేద ప్రజలకు ఉచితంగాపంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డైరెక్టర్ కెవి జగన్ట్ బాబు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ల తో తయారుచేసినరంగురంగుల విగ్రహాలనుఉపయోగించిపర్యావరణాన్ని కలుషితం చేయడం తప్ప ప్రకృతినిరక్షించుకోలేకపోతున్నామ ని,అందుచేతప్రతి సంవత్సరం వినాయక చవితినాడు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ఉపయోగించుకొని పర్యావరణాన్ని సంరక్షించుకుందాం అన్నారు. అందుచేతనే తమవంతుగా మండలంలోని కొన్ని గ్రామాల్లో మట్టితో తయారుచేసినవిగ్రహాలను ఉచితంగా పేదప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. మత సామరస్యానికి చిహ్నంగా నిలిచిన వినాయకుడు ప్రతి ఏట ముందు పూజలు అందుకుంటారన్నారు. ప్రతి ఏటా భక్తులు మట్టితో తయారుచేసిన విగ్నేశ్వరుని విగ్రహాలను పూజించి ఆశీర్వచనాలు పొందాల న్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కర్త అయిన కసిట్టి వెంకట జగన్ బాబు తోపాటు, మండల జనసేన అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసులు, బిజెపి మాజీ మండలాధ్యక్షుడు జవ్వాజి జనార్దన్ రావు, పోడతరపు లక్ష్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 28)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి చేతుల మీదుగా ఇటీవల ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను మార్కాపురం పట్టణంలో వివిధ వార్డులలో స్వయంగా ఆమె తిరిగి వారికి అందజేశారు. ఈ సందర్భంగా మార్కాపురం టౌన్‌లో దూదేకుల అబ్దుల్ రెహమాన్‌కి రూ.2,57,097, నగలపాటి వెంకట రమణకి రూ.15,541, గాలి పెద్ద చెన్నారెడ్డికి రూ.67,729, కందెపు పుల్లమకి రూ.98,864, షేక్ బాదుల్లాకి రూ.22,260, పైడిమర్రి శ్రీనివాసులుకి రూ.86,058లు, దేవతి ప్రకాష్‌రావుకి రూ.1,15,386, దూదేకుల చిన్న మీరావలికి రూ.1,31,595, సయ్యద్ సుభానికి రూ.1,15,536లు వెరసి మొత్తం రూ.9,10,066 చెక్కులను అందించారు.

## మాదాలవారిపాలెం, ఒబులక్కపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 28)

మండలంలోని మాదాలవారిపాలెం, ఓబులక్కపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో వేసినటువంటి పంటలు ఇన్సూరెన్స్ గడువు ఈ నెల చివరి వరకు మాత్రమే ఉన్నది. కావున ఇంకా ఎవరైనా చేపించుకోవాల్సిన రైతులు ఉంటే చేపించుకోవాల్సిందిగా తెలిపారు. రైతు వాటాగా కంది పంటకి ఎకరాకి రూ.430, సజ్జ రూ.156, వరి పంటకు రూ.860, మిరప పంట రూ.4,500 చెల్లించి కామన్ సర్వీస్ సెంటర్స్ నందు నమోదు చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి అరుంధతి తెలిపారు. రైతులు తమ పొలంలో వేసినటువంటి పంటను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవలెను. ఇన్సూరెన్స్ చేపించుకున్న రైతుల కూడా తప్పనిసరిగా పంట నమోదు చేపించుకోవాలి. ఇన్సూరెన్స్ చేపించుకొని పంట నమోదు చేయించుకోకపోతే ఇన్సూరెన్స్ వర్తించదు. కావున రైతులు తప్పనిసరిగా పంట నమోదు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రముకు వెళ్లి, పంట వేసిన పొలం చూపించి పంట నమోదు చేపించుకోవలెను. పంట అమ్ముకోవడానికి కూడా పంట నమోదు తప్పనిసరిగా ఉండాలి కావున పంట నమోదు రైతులు చేపించుకోవాలని తెలియజేశారు. కంది పంటలో కలుపు విషయంలో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## డీఎస్సీ సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియ పరిశీలించిన జేసీ ఆర్ గోపాల క్రిష్ణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)

గురువారం ఉదయం జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, ఒంగోలు రూరల్ మండల పరిధిలోని చెరువుకొమ్ముపాలెంలోని శ్రీ సరస్వతి జూనియర్ కళాశాలను సందర్శించి డిఎస్సి-2025కు సంబంధించి జరుగుచున్న సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ విద్యా శాఖాధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైపాలెంలో వైసిపి మూడు సార్లు గెలిచినా అభివృద్ధి చేసింది ఏమీ లేదు

## ఈ సారైనా ప్రజలు అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి
## వైపాలెం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 28)

మండలంలోని చాపలమడుగు గ్రామంలో పుల్లలచెరువు సొసైటీ చైర్మన్‌గా పాతకోటి రామిరెడ్డి, మెంబర్లు నారు వెంకట రామిరెడ్డి, పసుపులేటి పెద్దకొండలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కి పూల మాలలతో టపాసులతో పార్టీ శ్రేణులు ఘనం గా స్వాగతం పలికారు. నూతన కమిటీకి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన వైసీపీ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఇక్కడ అమాయక ప్రజలు వేసిన ఓట్లతో గెలిసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ టీవీ డిబెట్ల లలో పాల్గొని అబద్ధాలు మాట్లాడటం కాదని, ట్విట్టర్‌లో ట్వీట్ చేసి మౌనంగా ఉండటం కాదని అభివృద్ధి గతంలో అధికారంలో ఉన్న వైఎస్సార్ ప్రభుత్వం చేసిందో లేక అధికారం వచ్చిన 18 నెలల్లో మా తెలుగుదేశం ప్రభుత్వం చేసిందో తేల్చుకుందామని మా సవాల్ ని స్వీకరిస్తే ఎర్రగొండపాలెం సెంటర్లోనే ఎదురుగాని చర్చించుకుందాం అని "చర్చ" కి మేము సిద్ధమని ఈ సవాల్ స్వీకరిస్తే మీరు కూడా చర్చకు రావాలని ఆయన అన్నారు.

**టీడీపీ యువతకు ప్రాధాన్యం ఇస్తుంది**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత యువతకు నామినేటెడ్ పోస్టులు కట్టబెడుతూ బాధ్యతలు ఇస్తోందని గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. యువకులు పదవుల్లో ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశ్వాసం ఉంచారని గుర్తుచేశారు.మన ప్రాంతంలో సాగునీటి కొరత తీవ్రంగా ఉందని, రైతులు వర్షాధారపడి పంటలు సాగు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు సకాలంలో మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేయడం టిడిపి ధ్యేయమని చెప్పారు. సింగిల్ విండో సొసైటీలను రైతుల కోసం తీసుకొచ్చింది ఎన్టీఆర్ నేతృత్వంలోని టిడిపేనని గుర్తు చేశారు.

**పెన్షన్ల పెంపు చరిత్ర...** పెన్షన్ల పెంపులో నిజమైన చరిత్ర టిడిపిదేనని ఎరిక్షన్ బాబు స్పష్టం చేశారు. కాంగ్రెస్, వైసీపీ పెంచిన దానికంటే గణనీయంగా చంద్రబాబు గారు పెంచారని, నేడు ప్రతి అర్హుడు 4000 పెన్షన్ పొందుతున్నది చంద్రబాబు కృషి ఫలితమేనని చెప్పారు.

**వైసీపీ మోసాలు...** జగన్మోహన్‌రెడ్డి హయాంలో అమలు కాని వాగ్దానాలను ప్రజలు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. అన్న క్యాంటీన్ మూసేసింది జగన్.. మళ్లీ ప్రారంభించింది చంద్రబాబు. నిరుద్యోగ భృతి రద్దు చేసింది జగన్ – తిరిగి అందజేస్తున్నది టిడిపి. ఇల్లు, గ్యాస్, తల్లికి వందనం – ఇవన్నీ చంద్రబాబు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే" అని ఎరిక్షన్ బాబు వైసీపీ పై దుమ్మెత్తి పోశారు.

**అభివృద్ధి టిడిపిదే...** ఎర్రగొండపాలెం నుంచి పుల్లలచెరువు వరకు రెండు కోట్లతో రోడ్లు నిర్మించడం, ఎస్సీ కాలనీల్లో కోటి రూపాయల రోడ్లు వేయడం, హాస్టల్స్, డిగ్రీ కాలేజీలు, జలజీవన మిషన్ వంటి అభివృద్ధి పనులు అన్నీ టిడిపి హయాంలోనే జరిగాయని గుర్తుచేశారు.ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఒక్క దళితుడికైనా లోన్ వచ్చిందా? ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చారా? ప్రజలను మోసం చేసిన చరిత్ర వైసీపీదే అని నిలదీశారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే ప్రజలు ఇకపై మోసపోకూడదు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించి, అభివృద్ధి – సంక్షేమాన్ని అందరికీ చేరేలా చేయాలి అని ఎరిక్షన్ బాబు పిలుపునిచ్చారు. ఎర్రగొండపాలెంలో వైసీపీ మోసాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. అభివృద్ధి – సంక్షేమం టిడిపిదే, మోసాలు మాత్రం వైసీపీదే అని ఎరిక్షన్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, కాకర్ల కోటయ్య, శనగ నారాయణరెడ్డి, చేకూరి సుబ్బారావు, రెంటపల్లి సుబ్బారెడ్డి, పోట్ల గోవింద్, లక్ష్మణ్, గజ్జుల్లి భాస్కర్, మండల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యాశక్తి కార్యక్రమం బహిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)

ఆంధ్రప్రదేశ్లో విద్యాశాఖ ఉన్నత పాఠశాలలో సైన్సు ,మ్యాథ్స్, ఇంగ్లీషు , కెరియర్ గైడెన్స్ లో బేసిక్ నాలెడ్జ్ ను పెంచడానికి విద్యా శక్తి అనే కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ప్రకాశం జిల్లా ఫ్యాప్టో వ్యతిరేకిస్తూ బహిష్కరిస్తున్నట్టు ప్రకటించింది. విద్యా శక్తి కార్యక్రమం గురించి గౌరవ కమిషనర్ సంఘాలకు తెలియజేస్తూ, ఇది పూర్తిగా అయిచ్ఛికం అని తెలియజేసినప్పటికీ, జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ కార్యక్రమం పై రివ్యూలు చేస్తూ ఒత్తిడి తెస్తున్నారు. విద్యార్థులకు సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు శారీరక మానసిక ఉల్లాసం కోసం ఆటలకు కేటాయించాల్సిన సమయాన్ని విద్యాశక్తి అనే కార్యక్రమంతో మానసిక ఒత్తిడి కలుగజేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అదేవిధంగా ఉదయం నుంచి విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు కూడా తీవ్రమైన ఒత్తిడికి గురిచేయటం సరైనది కాదని ఈ కార్యక్రమాన్ని ఫ్యాప్టోగా బహిష్కరిస్తున్నట్టుగా ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు ప్రకాశం జిల్లా ఎడికి ఫ్యాప్టో పక్షాన ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ ప్రాతినిధ్యంలో ఫ్యాప్టో చైర్మన్ ఎర్రయ్య మరియు యుటిఎఫ్ బాధ్యులు ఎస్. రవి ఏపీటీఎఫ్ 257 శ్రీనివాసరావు , ఏపీటీఎఫ్ 1938 లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

# బద్దిపూడి చాగొల్లులో పొలం పిలుస్తుంది

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 28)



మండల పరిధిలోని బద్దిపూడి, చాగొల్లు రైతు సేవా కేంద్ర పరిధిలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి విజయకుమార్ మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలి. అలా చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చు రాయితీలు పొందవచ్చునని, ధాన్యం కొనుగోలు కేంద్రం నందు పంట అమ్ముకోవాలి అన్నా పంట నమోదు చేసికొని ఉండాలి అని రైతులకు తెలియజేశారు. పంట నమోదు చేయించుకొన వలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకము, ఆధార్ కార్డు మరియు మొబైల్ నెంబర్ తీసుకుని రైతు సేవా కేంద్రము లోని అధికారిని కలవాలి అని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులు అయిన జనుము, జీలుగ విత్తనాలు కొరకు రైతు సేవా కేంద్రం లో సంప్రదించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌ఏ యోగేష్, వీఏఏ, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## విద్యుత్ పోరాట అమరవీరులకు ఘన నివాళులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 28)

వామపక్షాల రాష్ట్ర పిలుపులో భాగంగా గురువారం ఉదయం సిపిఎం ఆధ్వర్యంలో ఉలవపాడు మండలంలో విద్యుత్ పోరాట అమరవీరులు రామకృష్ణ , విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి లకు ఘనమైన నివాళులు అర్పించారు. అమరవీరుల ప్రతిజ్ఞ దినంగా పాటిస్తూ గురువారం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై ట్రూ అప్, సర్ చార్జీలు వంటి వివిధ రూపాల్లో వేస్తున్న విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ నాయకులు కత్తి సుజాత, సిపిఎం నాయకులు వీసం. విజయ్ కుమార్, ఎం లలితమ్మ, మల్లవరపు అంకమ్మరావు, శ్రీను, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అమరవీరులకు నివాళులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 28)

2000 సంవత్సరం ఆగస్టు 28న ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన విద్యుత్తు పోరాట ఉద్యమంలో వీరులకు స్థానిక వామపక్ష ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్లో జరిగిన కార్యక్రమంలో 2000 సంవత్సరం హైదరాబాద్ బషీర్ భాగ్ వద్ద అప్పటి చంద్రబాబు ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో మరణించిన అమరవీరుల కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాల స్వాముల 25వ వర్ధంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని స్మరించుకుని ఇవాళ అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పెంచుతున్న విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెంచిన విద్యుత్, ట్రూ అప్ చార్జీలు, స్మార్ట్ మీటర్లు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కమిటీ కన్వీనర్ పిల్లి బాల నర్సయ్య, ఆరికట్ల శ్రీను, విశ్రాంతి ఆర్టీసీ ఉద్యోగులు ఎస్కే కరీముల్లా, రామారావు, ఎస్కే మస్తాన్ వలి ఎస్ కే భాష, యోగయ్య, సీనియర్ సిటిజన్ నారాయణరెడ్డి, సిపిఐ నాయకులు పి వి కొండయ్య,జి ఏసు రత్నం,జెవివి నాయకులు బి దేవప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మాజీ నాయకులు ప్రభుదాస్, శీను, వెంకటేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## నేడు కారంపూడిలో జరగబోయే స్త్రీ శక్తి
### భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి
### మున్సిపల్ వైస్ చైర్మన్ కలివెల జ్యోతి కిషోర్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 28)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల్లో, కీలక పథకమైన స్త్రీ శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేసి, మహిళా మణులందరికీ ఆర్థిక భరోసాను చేకూర్చిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నారా లోకేష్ బాబుకు, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలచే కారంపూడి మండల కేంద్రంలో (శుక్రవారం రోజు) నేడు నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ కలివెల జ్యోతి కిషోర్ కోరారు. ఈ సందర్భంగా గురువారం వైస్ చైర్మన్ జ్యోతి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలన్నీ 90 శాతం అమలయ్యాయని, ఒక ఏడాది కాలంలోనే ప్రజలకు సంతృప్తికరమైన సంక్షేమాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందించిందని వివరించారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసి, ఆడపడుచుల ఆర్థిక ప్రగతికి చేయూతనందిస్తున్నామని వైస్ చైర్మన్ జ్యోతి అన్నారు. ఈ భారీ బహిరంగ సభకు మాచర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, మాచర్ల పురపాలక సంఘ వైస్ చైర్మన్ కలివెల జ్యోతి కిషోర్ పిలుపునిచ్చారు.

## ముప్పాళ్ళపాడు పిఎసిస్ ఛైర్మన్‌గా కుందురు నారాయణరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 28)**
మండలంలోని ముప్పాళ్ళపాడు పిఎసిఎస్ ఛైర్మన్ గా కుందురు నారాయణరెడ్డి, పీఏసీ డైరెక్టర్లుగా వేసేపోగు రాజేష్, కూరాకు బాలనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి ఏఎంసీ ఛైర్మన్ యారవ రమా(శ్రీనివాస్ , మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, పాడు ఎంపీటీసీ ఉడుముల వెంకటసుబ్బారెడ్డి, ఏయంసీ డైరెక్టర్లు గాయం కృష్ణారెడ్డి, కూడలి రోశయ్య, టీడీపీ నాయకులు రెడ్డెం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, కోటపాటి శేషయ్య, దేవిరెడ్డి రాజారెడ్డి, దశరథ, కోటయ్య, తాతపూడి బుజ్జి, ఎర్రయ్య, సుబ్బయ్య, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీ పై గడ్డి విత్తనాలు పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 28)**
మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో రాయతీ పై గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పుల్లలచెరువు పశు వైద్య అధికారి మీరావలి తెలియజేశారు. గడ్డి విత్తనాలు కావలసిన పాడి రైతులు వారి యొక్క రైతు సేవ కేంద్రాలను సంప్రదించగలరు. రైతులు వస్తూ వారి వెంట ఆధార్ కార్డు, పాసు బుక్ లను తీసుకొని రావాలని తెలిపారు. 5కేజీల గడ్డి విత్తనాల సంచి పై రూ.90ల రాయితీ పై కూటమి ప్రభుత్వం పాడి రైతులకు సబ్సిడీ ఇస్తుందని ఈ చదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాడిపశువులకు పచ్చని గడ్డిని అందించ వలసిందిగా ఆయన తెలిపారు. ఈ విధంగా పాడిపశువులకు పచ్చని గడ్డిని అందించడం వలన పశువుల నుండి అధిక మొత్తంలో పాలు దిగుబడి చేసుకోవచ్చని ఆయన ఒక ప్రకటన తెలిపారు.

## ఏపీఎం పిచ్చయ్యకు ఘన సన్మానం





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 28)**
స్థానిక ఎస్సీబీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో గురువారం డిఆర్డిఏ వెలుగు మార్కాపురం మండల ఏపీఎం పిచ్చయ్యను సీసీలు నాగయ్య, స్వామి, గోపాల్‌రెడ్డి, మనో కుమారి, మండల సమాఖ్య అధ్యక్షురాలు బీబులు, వివోఏలు కలిసి శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఆగస్టు 15వ తేదీన ఉత్తమ సేవలందించిన ఉద్యోగిగా మార్కాపురం మండల వెలుగు ఎపిఎం పిచ్చయ్య జిల్లా మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఒంగోలులో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపీఎం పిచ్చయ్య మాట్లాడుతూ మండలంలోని సీసీలు, వివోఏలు కష్టపడి పనిచేసి ప్రభుత్వం ప్రాజెక్టు ద్వారా నిర్వహిస్తున్న పనులను సకాలంలో పూర్తి చేయడం వలన మార్కాపురం మండలాన్ని గుర్తించి ఈ గౌరవాన్ని అందించారని తెలిపారు. ఈ గౌరవం మండలంలో పనిచేస్తున్న వెలుగు సిబ్బంది అందరికీ దక్కుతుందని తెలిపారు.

# ఒంగోలులో పలు చోట్ల వినాయక చవితి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)**
ఒంగోలు నగరంలో వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. కొణిజేడు బస్టాండ్ గణేష్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో, కోర్ట్ సెంటర్లో ఆంజనేయ స్వామి గుడి ముందు కార్పొరేటర్ తిప్పరపల్లి రవితేజ, యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో, అతిపెద్ద భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు, గోపాల్ నగరం, కమ్మపాలెం, కొత్తపట్నం బస్టాండ్, రంగుతోట వద్ద ముత్యాలతో ఉయ్యాలపై కొలువు చేసి ఉంజల సేవ చేశారు. మున్సిపల్ ఆఫీసు ఎదురుగా హైదరాబాద్ బాలాపూర్ తరహాలో అతిపెద్ద భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు, దక్షిణం బజార్ విఘ్నేశ్వర బాల భక్త సమాజం ఆధ్వర్యంలో 6,116 శంఖాలతో 35 అడుగుల గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తమిళనాడులోని రామేశ్వరం నుండి శంఖలు తీసుకువచ్చి వినాయక



విగ్రహాన్ని రూపొందించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ కోసం తాము ప్రతీ ఏడాది వినూత్న రీతిలో పర్యావరణ హిత గణనాథుని ప్రతిమలను ఏర్పాటు చేస్తామన్నారు. 11వ రోజున శంఖాలను భక్తులకు వినియోగిస్తామని నిరాహాకులు తెలిపారు. వినాయక విగ్రహానికి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. ఒంగోలులో వెరైటీగా ఏర్పాటు చేసిన శంఖుల వినాయకుడిని, పెద్ద విగ్రహాలను చూసేందుకు భక్తులు భారీగా తరలి వచ్చారు, మండపాల వద్ద లైటింగ్ ప్రజలను ఆకర్షించాయి.





















## పోలీస్ స్టేషన్‌లో హెచ్ఐవీ పై అవగాహన శిబిరం




**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 28)**
మండల కేంద్రమైె తర్లు పాడులోని స్థానిక పోలీస్ స్టేషన్లో హ్యాండ్సప్ కంప్రెషన్సేవాసంస్థ ,అరుణఆధ్వర్యంలో ఏపీ సాక్స్ డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోల్ యూనిట్ ఆదేశాల మేరకు ఐ ఈ సి క్యాంప్గురువారం జరిపారు. ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి ఓ ఆర్ డబ్ల్యు పి రేణుక దేవి మాట్లాడుతూ ప్రతిమనిషికి హెచ్ఐవి నాలుగు మార్గాలలో సోకుతుందన్నారు. వీటిని నియంత్రించడంలో యువతముఖ్యపాత్ర పోషించాలన్నారు. గర్భిణీ స్త్రీలలో సోకే హెచ్ ఐ వి తెలుసుకునేందుకు సిపిలిష్ పరీక్షల ప్రాముఖ్యత వివరించారు. హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ చట్టం 2017 ప్రకారం బాధ్యతలపై వివక్షత చూపకుండా సమాజం వారిని అక్కునచేర్చుకోవాలన్నారు. హెచ్ఐవి నివారణ కొరకు కండోమ్స్ ను ఉపయోగించాలన్నారు. దీని కొరకు 10 97 హెల్ప్ లైన్ నెంబర్ నుసంప్రదించి అవగాహనచేసుకోవచ్చా అన్నారు. హెచ్ఐవి అనేది వ్యాధి కాదు, అంటించుకుంటే వచ్చే వ్యాధి కూడా కాదు. ఈ అపోహ సమాజంలో తొలగిపోవాలి అన్నారు. ఈ విషయా లను గుర్తు చేస్తూహెచ్ఐవినినియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎస్ఐ బ్రహ్మానాయుడు, సిబ్బంది పిఈ నాగేంద్ర, కె అరుణ, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో వర్షాలు కురవాలని ప్రార్థనలు

### కమ్మవారిపల్లిలో ఉపవాస ప్రార్థన



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 28)**
సకాలంలో వర్షాలు కురిసి రైతులకు మేలు జరగాలని ప్రపంచ శాంతి కలగాలని కోరుతూ కనిగిరి మండలం దిరుసవంచ గ్రామపంచాయతీ కమ్మవారి పల్లి ఎస్సీ కాలనీ లోని మందిరం పెద్దలు విశ్వాసులు నేడు ఉపవాస ప్రార్థనలను నిర్వహించారు ఈ సందర్భంగా పాస్టర్ కోలా ఏసురత్నం ప్రతి సంవత్సరం ఆగస్టు మాసంలో రైతుల కోసం కొండ ప్రాంతంలో ఏసుక్రీస్తుకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తామని ఆ యేసు ప్రభు దయ వల్ల సకాలంలో వర్షాలు పడి దేశంలో సమృద్ధిగా ధాన్యం దేశ ప్రజల ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థనలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ కాపరి కోలా యేసు రత్నం, సంఘ పెద్దలు కోలా విలియం,కోలా చిన్న చిన్నయ్య, పెద్ద పేతురు, నరసయ్య, బాలసాని రవి,గుడిపాటి పల్లి సర్పంచ్ కటికల రెబ్కా వెంకటరత్నం, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గోన దానయ్య, గ్రామ పెద్దలు సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మార్కాపురం జిల్లా తథ్యం

**ఎమ్మెల్యే ముత్తుముల**
**రెండు నెలలలో అందరూ శుభవార్త వింటారు**
**గణేష్ మండపంలో ముత్తుముల**
**అశోక్‌రెడ్డి తీపికబురు**
**వెలుగొండ ప్రాజెక్టు జాతికి అంకితం అని చెప్పి**
**కనీసం ఒక్క ఎకరాకు అయినా నీళ్లు**
**అందించారా**
**సుపరిపాలన ఎన్‌డిఏ కూటమి**
**ప్రభుత్వంతోనే సాధ్యం**
**ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 28)**

కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్ లో కంభం సొసైటీ బ్యాంకు చైర్మన్ కేతం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని ఆలయంలో వినాయకుడిని ఏర్పాటు చేసిన సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హాజరు అయ్యారు. వినాయకుడిని పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వినాయకుని భక్తులకు అందరికి వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం కంభం మండల ప్రజలకు శుభవార్తని అందించారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తుందని గత ప్రభుత్వం లాగా హామీలు ఇచ్చి వెనక్కి తీసుకోమని గతప్రభుత్వం అమ్మవడి పిల్లలు ఎంతమంది ఉన్నా అందరికి ఇస్తామని చెప్పి తరువాత ఇంట్లో ఒక్కరికే ఇస్తాము అని మోసం చేసిందని అలాగే మధ్యపాన నిషేధం అని చెప్పి ఏవేవో కొత్తకొత్త బ్రాండులు తెచ్చి మందుబాబుల ఆరోగ్యాలతో ఆడుకుందని ఎందరో కల్తీ మద్యం సేవించి చనిపోయారని, అలాగే పింఛన్ రెండువేలు పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని కాని కూటమి ప్రభుత్వం వచ్చిరాగానే ఒక్కసారిగా పింఛన్ పెంచిందని అలాగే మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అలాగే ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు తల్లికివందనం అందజేసిన ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యం అయిందని అంతేకాకుండా కల్తీ మద్యాన్ని తీసివేసి మందుబాబులకు నాణ్యమైన మందును అందిస్తున్నామని, అంతేకాకుండా ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఆడపడుచుల మొఖాలలో ఆనందం చూస్తున్నామని గతంలో పురుషులు 70%మంది ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తే మహిళలు కేవలం 30%మంది ప్రయాణం చేసేవారని కాని ఇప్పుడు పురుషులు 30%మంది ప్రయాణం చేస్తుంటే 70%మహిళలు ప్రయాణం చేస్తున్నారని ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే వైసీపీ నాయకులు ఓర్వలేక ఏదేదో అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని అలాగే ఇచ్చిన హామీ ప్రకారం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న మార్కాపురం జిల్లా ఏర్పాటు తప్పకుండా జరుగుతుందని రెండునెలలలో అందరూ మార్కాపురం జిల్లా అనే శుభవార్తను వింటారని తెలియజేస్తూ వినాయకుని భక్తులకు వినాయకుని ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని అందరూ సుఖసంతోషాలతో జీవితాన్ని గడుపుతూ సంతోషంగా వినాయకుని పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కూటమి నాయకులు,కార్యకర్తలు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.







# బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 28)**

పెద్దారవీడు మండలం నూతన తాసిల్దారిగా బి దిలీప్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దారవీడులో విధులు నిర్వహిస్తున్న శైలేంద్ర కుమార్ పదవి విరమణ చేయడంతో మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ తాసిల్దారిగా విధులు నిర్వహిస్తున్న బి దిలీప్ కుమార్ ను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దారవీడుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సమస్యలు ఏవైనా ఉంటే నా దృష్టికి తీసుకురండి వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ప్రజా సమస్యలపై పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. ప్రభుత్వం చేపట్టిన సేవలను కూడా ప్రజలు సద్వినియోగం చేసుకొని. సమస్యలు ఏవైనా ఉంటే అర్జీ రూపంలో మీకోసం కార్యక్రమంలో అందజేయాలని సూచించారు. బాధ్యతలు చేపట్టిన దిలీప్ కుమార్ ను రెవిన్యూ ఇన్స్పెక్టర్ గోపి రెవిన్యూ సిబ్బందితో కలిసి తాసిల్దార్ దిలీప్ కుమార్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, సర్వేయర్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి సంఘం డైరీ కృషి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 28)**

పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి సంఘం డైరీ కృషి చేస్తుందని, గురజాల సంఘం డైరీ డైరెక్టర్ పి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం మాచర్ల మండలంలోని గన్నవరం గ్రామంలో 2024-2025 సంవత్సరానికి పాడి రైతులకు బట్వాడ మొత్తం రు రూ.1,78,50,795 గాను రూ.11,60, 301 రూపాయల బోనస్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరీ మేనేజర్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి సంగం డైరీ ఎంతో కృషి చేస్తుందని, అందులో భాగంగా ప్రతి సంవత్సరం పాడి రైతులకు ప్రతి వంద రూపాయల పాల ఉత్పత్తికి 6.5 రూపాయల బోనస్ పంపిణీ చేస్తున్నామన్నారు. అలానే పశువులకు సంబంధించిన బలం మందులు, దాన కట్టలు, గడ్డి విత్తనాలు లాంటివి వారికి సబ్సిడీపైఅందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ, పశువైద్యులు డాక్టర్ రవితేజ, సూపర్వైజర్ శివ, మట్టారెడ్డి, కందులరామకృష్ణరెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

# మంత్రి గొట్టిపాటి ఆదేశాలతో బస్ సర్వీసు ప్రారంభం



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 28)**

మండలంలోని మణికేశ్వరం గ్రామానికి ఏపీఎస్‌ఆర్టీసీ సదుపాయం లేక వృద్ధులు, విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన గ్రామ టీడీపీ నాయకులు కరిముల్లా , కొంతమంది గ్రామస్తులు కలసి సమస్యను గత నెలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈ మేరకు గురువారం అధికారులు మణికేశ్వరం గ్రామానికి నూతన బస్సు సర్వీసును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి ఫ్లెక్సీలు చేతపట్టి కృతజ్ఞతలు తెలిపారు,అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, రూబేను,రవి, ఆదినారాయణ,కాలేషా, రఘుబాబు, సుధాకర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# 21 మందికి చెక్కులు పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఆగస్టు 28)**

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్, ద్వారా 21 మందికి రూ.8,94,513లు, ముగ్గురికి ఎల్‌వోసీల ద్వారా రూ.9,00,000లు వెరసి మొత్తం రూ.17,94,513ల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వైపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఆపదలో అండగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయ నిధి అని, ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయాన్ని మరువకూడదని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.





# స్త్రీ శక్తి విజయోత్సవ సభను జయప్రదం చేయండి

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 28)**

స్త్రీ శక్తి పథకాన్ని దిగ్విజయంగా అమలు చేసిన సందర్భంగా కారంపూడి మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి మహిళామణులతో నిర్వహించే విజయోత్సవ సభను జయప్రదం చేయాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఓ ప్రకటనలో ఆయన తెలియజేశారు. ఈ నెల 29 శుక్రవారం ఉదయం 10 గంటలకు కారంపూడి ఆర్ అండ్ బంగ్లా ఎదురుగా నిర్వహించే ఈ సభకు నియోజకవర్గ స్థాయిలోని మహిళలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మహిళలకు ఎటువంటి అసౌక్యం కలగకుండా పార్టీ శ్రేణులు అన్నీ ఏర్పాట్లును పూర్తి చేశారన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిధులుగా హాజరవుతారని ఆయన వెల్లడించారు.

# ఆల్ఫా స్కూల్లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 28)**

స్థానిక ఆల్ఫా స్కూల్లో వినాయక చవితి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అనేక మంది విద్యార్థులు పాల్గొని చక్కని సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫా స్కూల్ ప్రిన్సిపల్ వేల్పుల వెంకట్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, సీనియర్ ఉపాధ్యాయులు ఏడుకొండలు, కోటారెడ్డి, ప్రిస్కిల్లా, శశికళ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం వేయగా 10వ తరగతి విద్యార్థులు రూ.10,116లు దక్కించుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం నిమజ్జనానికి వినాయకుడిని తరలించారు.







